పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 29 బుధవారం 17- 12 - 2025 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

# నియామక పత్రాలు, డబుల్ ఓవర్ టైమ్ వేతనం తప్పనిసరి


**మానవాళికి అతి పెద్ద సవాల్- ప్రధాని మోదీ ఆందోళన**

అమల్లోకి వచ్చిన
4 కొత్త కార్మిక కోడ్‌లు

ఉద్యోగులందరికీ
కనీస వేతనం హామీ

మారనున్న టేక్-హోమ్ శాలరీ,
పెరగనున్న పీఎఫ్, గ్రాట్యుటీ

గిగ్ వర్కర్లకు తొలిసారిగా
సామాజిక భద్రత



దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఏర్పాటైన జీ20 లీడర్స్ సమ్మిట్ రెండవ సెషన్‌లో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. పలు అంశాలను ప్రస్తావించారు. మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకే అంకితం



నెల రోజుల్లో టిమ్స్ సనత్‌నగర్ నుంచి రోగులకు వైద్య సేవలు ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించిందని.. నెల పూర్తి అయిందని..ఎప్పటిలాగే మరో తేదీ ప్రకటిస్తారా? అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో ప్రశ్నించారు.

కోతల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనికి సమాధానం ఏమిటని నిలదీశారు.

నెల రోజుల్లో టిమ్స్ సనత్‌నగర్ నుంచి రోగులకు వైద్య సేవలు మిగతా 2లో

# పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుంది

**హరీశ్ రావు మనిషి కాబట్టే చర్యలు లేవు**

నా గురించి మాట్లాడితే తాట తీస్తా...
నిరంజన్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన తండ్రి వయసు వారని ఇన్నాళ్లు తాను ఏమి అనలేదని కానీ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే ఊరుకునేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.




# అప్పులపై రేవంత్ తప్పుడు ప్రచారం



8 వడ్డీలపై కాంగ్రెస్ కాకిలెక్కల డొల్లతనం బయటపడింది

8 వడ్డీల లెక్కలపై అబద్ధాలు చెప్పిన రేవంత్ క్షమాపణ చెప్పాలి : కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితితోపాటు గత ప్రభుత్వం చేసిన మిగతా 2లో

# కోతల ముఖ్యమంత్రి.. టిమ్స్‌పై సమాధానమేదీ?

విశ్రాంత ఉద్యోగి మాటలు వింటే
మనస్సు చలించిపోతున్నది

వైరా నియోజకవర్గానికి రాష్ట్రప్రభుత్వం ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిందని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని నిరంతరం కొనసాగుతుందన్నారు.

ఈ నియోజకవర్గంలో ఇప్పటికే 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేశామని ఇప్పటికే రెండు స్లాబులు కూడా పూర్తి అయ్యాయన్నారు.

ఈ నియోజకవర్గంలో తనకెంతో అనుబంధం ఉందని, విడదీయరాని బంధం ఉందని ప్రతి ఊరు, ప్రతిమనిషి వారి సమస్యలు అన్నీ తనకు తెలుసు అన్నారు.

తన రాజకీయ జీవితం కూడా ఈ నియోజకవర్గ నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు.

వైరా నియోజకవర్గం ప్రజలకు తాగు సాగునీటి కోసం తాను దీక్ష ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, తొలిసారి కేసునమోదు కావడంతో పాటు కోర్టు కూడా వెళ్ళింది ఈ నియోజకవర్గ ప్రజల కోసమేనని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైరాప్రాజెక్టుకు సంబంధించి లెఫ్ట్ రైట్ కెనాల్ లైనింగ్ కోసం 42 కోట్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.

**కమిషన్లు రావనే ఇవ్వడం లేదా?**

**సీఎం మాటలు నీటి మూటలు**

**వైరా నియోజకవర్గానికి ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులు మంజూరు..**



ఈ విశ్రాంత ఉద్యోగి మాటలు వింటే మనస్సు చలించిపోతున్నదని.. మూటలు, కోతలు, వాటాలు, కమీషన్ల గురించి మాత్రమే పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కన్నీళ్లు కనిపించడం లేదా? వేదన వినిపించడం లేదా? అని నిలదీశారు.

వైరా నియోజకవర్గానికి రాష్ట్రప్రభుత్వం ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిందని మిగతా 2లో

## సర్పంచ్ ఎన్నికల కోసమే మహిళలకు ముతక చీరలు



V కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు.

V కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు మిగతా 2లో

## ఇకపై డబ్బు ఉండదు.. ఉద్యోగం అనేది కనుమరుగవుతుంది

కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్ సాంకేతికతల అభివృద్ధి కారణంగా, రాబోయే ఇరవై సంవత్సరాలలో డబ్బు అనేదే ఉండదు అని ఎలాన్ మస్క్ అంచనా వేశారు.



కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్ సాంకేతికతల అభివృద్ధి కారణంగా, రాబోయే ఇరవై సంవత్సరాలలో డబ్బు అనేదే ఉండదు అని ఎలాన్ మస్క్ అంచనా వేశారు. పని అనేది ఒక ఐచ్ఛిక ఎంపిక గా మారుతుందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పురోగతి ఇదే వేగంతో కొనసాగితే, మిగతా 2లో

## ఉక్రెయిన్ విషయంలో అమెరికా చేస్తున్న కృషికి మేము కృతజ్ఞులం.

మాకు అమెరికా నాయకత్వం ఎంతో ముఖ్యమైనది. వీలైనంత వరకు మేము నిర్మాణాత్మకంగా పనిచేస్తూనే ఉన్నాం అని చెప్పుకొచ్చారు.




ఉక్రెయిన్ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు కీవ్ అసలు కృతజ్ఞత మిగతా 2లో

## బంగ్లాలో భూకంపం 10 మంది మృతి

బంగ్లాదేశ్ లో భూకంపం బీభత్సం సృష్టించింది. మధ్య బంగ్లాదేశ్ ప్రాంతాలలో పాటు ఆ దేశ రాజధాని ఢాకాలోని భూమి కంపించింది.




బంగ్లాదేశ్ లో భూకంపం బీభత్సం సృష్టించింది. మధ్య బంగ్లాదేశ్ ప్రాంతాలలో పాటు ఆ దేశ రాజధాని ఢాకాలోని భూమి కంపించింది. దీంతో 10 మంది మృతి చెందడంతో మిగతా 2లో

# అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్: తలసాని



T అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు.

T సనత్‌నగర్‌లోని బీకే గూడలో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తలసాని పాల్గొన్నారు.

T 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటీజన్స్‌ను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు.

అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

# ఎన్నిసార్లు చెప్పినా మీరింతేనా..?

మౌలిక వసతుల కల్పనపై రాజీ పడొద్దు
అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
మీర్‌ఖాన్‌పేటలో ఏర్పాట్ల పరిశీలన

'మీరు మారరా? ఎన్ని సార్లు చెప్పినా మీ పని తీరు ఇంతేనా? తక్కువ వేతనాలున్న, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు ప్రతి నెలా చెల్లించాలని గతంలో ఆదేశించాను కదా..మరి ఎందుకు అమలు చేయట్లేదు'. అంటూ ఆర్థిక శాఖ అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

ఎంప్లాయిస్ వేతనాలను గ్రీన్‌చానల్ ద్వారా చెల్లించాలని గతంలో ఆదేశించానని, అయినా సకాలంలో శాలరీలు వేయడం లేదని.. జిల్లాల నుంచి ఇంటెలిజెన్స్, ఎస్‌బీ, ఉద్యోగ సంఘాల ద్వారా తనకు సమాచారం చెప్పినట్టు టాక్.

రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి.. ఆర్థిక శాఖ అధికారులు, సీఎస్,ఇతర శాఖల ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలపై చర్చ జరిగిందని, వారికి సకాలంలో వేతనాలు ఎందుకు అందడంలేదని అధికారులను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం.

చిరు ఉద్యోగులకు వేతనాలను స్ట్రీమ్‌లైన్ చేయాలని, మొదటి వారం కల్లా అందితే వారు ఉత్సాహంగా పని చేస్తారని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తారని సూచించినట్టు తెలిసింది.

**2 లక్షలకుపైగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు**

**వేతనాలు ఇవ్వకుంటే ఇబ్బంది పడరా?**

**చిన్న పొరపాటూ జరగొద్దు**

**గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలి**



ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెగ్యులర్ ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు ఇవ్వడం ప్రారంభించామని గుర్తుచేసినట్టు టాక్. చిరు ఉద్యోగులకు వేతనాలను స్ట్రీమ్‌లైన్ చేయాలని, మొదటి వారం కల్లా అందితే వారు ఉత్సాహంగా పని చేస్తారని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తారని సూచించినట్టు తెలిసింది.

'మీరు మారరా? ఎన్ని సార్లు చెప్పినా మీ పని తీరు ఇంతేనా? తక్కువ వేతనాలున్న, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు మిగతా 2లో

## నితీశ్ కుమార్ ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధం



Z సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేయాలన్నదే మా షరతు అని వెల్లడి

Z తమ ఐదుగురు ఎమ్మెల్యేలు వారానికి రెండు రోజులు ఆఫీసులో ఉండాల్సిందేనని ఆదేశం

Z ఆర్జేడీ 'ఎంవై' సమీకరణం బీజేపీని ఆపలేకపోయిందని విమర్శ

ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే, ఇందుకు ఒక స్పష్టమైన షరతు విధించారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురవుతున్న సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేస్తేనే తమ మద్దతు మిగతా 2లో

## కాల్వ గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి బ్యాగరి రోజ ఘనవిజయం



**నిర్మల్ / దిల్వార్ పూర్. / డిసెంబర్ 16 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** దిల్వార్ పూర్ మండలంలోని కాల్వ గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి బ్యాగరి రోజ ఘనవిజయాన్ని సాధించారు. ఆదివారం రోజు జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు పోటీ పడగా, బ్యాగరి రోజ విజయ కేథనాన్ని ఎగరవేశారు. విద్యావంతురాలైన బ్యాగరి రోజా 222 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బ్యాగరి రోజ కు 681 ఓట్లు రాగా, ఓటర్ మహాశయులు బ్యాట్ గుర్తుకు ఓటేసి విద్యావంతు రాలిని ఎన్నుకున్నారు. ప్రత్యర్థులు బలవంతులైనప్పటికీ స్వతంత్ర అభ్యర్థి బ్యాగరి రోజ గణవిజ యం సాధించి సత్తా చాటారు. నాపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి గ్రామస్తులు నా బాధ్యతను ఇంకా పెంచారని ఆమె అన్నారు. గ్రామాభివృద్ధి కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని బ్యాగరి రోజ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు కుంటోల్ల వెంకటస్వామి (రాష్ట్ర ఉపాధ్యక్షులు ) ఈ పురుషోత్తం (జాయింట్ సెక్రెటరీ ) తదితరులు పాల్గొన్నారు

## 67వ వార్డుగా మంఖాల్ పేరు ప్రకటించాలని కోరుతూ మంత్రికి వినతి..



**మహేశ్వరం డిసెంబర్ 16, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** 67 వ వార్డుగా మంఖాల్ పేరును ప్రకటించాలని కోరుతూ బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మంఖాల్ ప్రాంతానికి ఎంతో ఘనచరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. ఇమామ్ గూడ, తుక్కుగూడ, హర్షగూడ, బాసగూడకు ఎంతో వారసత్వ చరిత్ర కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. వాటన్నిటినీ పరిగణలోకి తీసుకొని మంఖాల్ ను 67వ డివిజన్ గా ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ లీడర్ ఎం.డి.బాషీర్, ముచ్చర్ల శ్రీహరి గౌడ్, కల్వకోల్ సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి.

**రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, నియోజకవర్గం బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్.**



**మహేశ్వరం, డిసెంబర్ 16, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరు, మహేశ్వరం మండలాలలో నేడు జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే సాధ్యమవుతుందని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనతో గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే రైతుకు రైతు వేదిక, క్రీడా ప్రాంగణాలు, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాలు, స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్లు వంటి సుమారు 46 కేంద్ర పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అందుకే గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం బీజేపీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకోవాలని కోరుతూ, మెజారిటీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తాండ్ర ( జి )గ్రామంలో విజయం సాధించిన కొప్పుల వెన్నెల.. నర్సయ్య



**నిర్మల్ / సారంగాపూర్ / డిసెంబర్ 16 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** సారంగాపూర్ మండలంలోని తాండ్ర ( జి ) గ్రామంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆదివారం రోజు కొప్పుల వెన్నెల.. నర్సయ్య విజయకేతనం ఎగురవేశారు. పోటీలో నలుగురు అభ్యర్థులు పోటీ పడగా వెన్నెల నర్సయ్య 399 ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థి పై 16 ఓట్లతో గెలుపొందారు. తాండ్ర ( జి )గ్రామస్తులు నా మీద నమ్మకముతో ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ముందు ఉండి పని చేస్తానని, ఎవరికి ఏ ఆపాద వచ్చినా ముందుంటానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కత్తెర గుర్తుకు ఓటేసి నా బాధ్యతను ఇంకా పెంచారని వెన్నెల అన్నారు. తాండ్ర ( జి. ) గ్రామ సర్పంచ్ వెన్నెలను మంగళవారం రోజు తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు కుంటోల్ల వెంకటస్వామి (రాష్ట్ర ఉపాధ్యక్షులు) ఈ . పురుషోత్తం (జాయింట్ సెక్రెటరీ) సర్పంచ్ వెన్నెలను సన్మానించారు.

## కుంటోల్ల లస్మన్న ను సన్మానించిన ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు



**నిర్మల్ / సారంగాపూర్ / డిసెంబర్ 16 ( తెలంగాణ గళం న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** సారంగాపూర్ మండలంలోని కంకేట గ్రామంలో రెండో విడత ఆదివారం రోజు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సింది కార్ సాహెబ్ రావు 35 ఓట్ల మెజార్టీతో విజయాన్ని సాధించారు. హోరా హోరీగా జరిగిన కౌంటింగ్ లో సింది కార్ సాహెబ్రావ్ చివరికి విజయాన్ని సాధించారు. వెంటనే ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ గా కుంటోల్ల లక్ష్మన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం రోజు ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు కుంటొల్ల వెంకటస్వామి (రాష్ట్ర ఉపాధ్యక్షులు) ఈ . పురుషోత్తం ( జాయింట్ సెక్రెటరీ ) మాజీ సర్పంచ్ ఈసారి భూమన్న , మాజీ ఉపసర్పంచ్ పెద్దింటి శ్రీనివాస్ రావు, కుంటోల్ల చిన్న పర్వాన్న, మేకల శంకర్. బాల సాహెబ్రావ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండలంలో నేడే మూడవ విడత ఎన్నికలు




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓదెల మండలంలో నేడు జరగబోయే ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. మొత్తం 22 గ్రామ పంచాయతీలకు గాను ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన 21 గ్రామపంచాయతీలకు 17 బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది. మండలంలో జరిగే ఎన్నికలలో సర్పంచ్ స్థానాలకు 86 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు .198 వార్డులలో 39 వార్డులు ఏకగ్రీవమైనయి 159 వార్డులకు పోలింగ్ జరగనుంది 418 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓదెల మండలంలో మొత్తం ఓటర్లు 35, 807 మంది ఉన్నారు. ఓదెల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి గాను పదిమంది అభ్యర్థులు పోటాపోటీ గాను బరిలో నిలిచారు సర్పంచ్ ఎవరు అన్నది నేడే తేలనుంది

# గ్రామపంచాయతీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఈనెల 17న 3వ విడతలో ఎన్నికలు నిర్వహించే**

**పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**





**పోరు తెలంగాణ నెక్కొండ డిసెంబర్ 16 వరంగల్ జిల్లా నర్సంపేట /చెన్నారవుపేట ఖానాపూర్/నెక్కొండ డిసెంబర్ 2025.** జిల్లాలో 3వ విడతలో బుధవారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పటిష్టంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో, నెక్కొండ లోని మహేశ్వరి గార్డెన్స్ లో, ఖనాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో, చెన్నారావుపేట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను వేర్వేరుగా మండలాలవారిగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియ జేయాలని సూచించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్క రించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాలు, ముద్రలు, ఫారాలు తదితర ఎన్నికల సామాగ్రి సమయానికి, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో గందరగోళం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసేలా సమన్వయంతో వ్యవ హరించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన చోట వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వ హణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, సుమా, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారులు ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు**




**కొత్తగూడెం డిసెంబర్ 16 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక,సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా,గొడవలు,సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని,వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు.ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు,ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు. మూడో విడుతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-619, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-134,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-168,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-184,మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-183 లను గుర్తించినట్లు తెలిపారు.

## కాంగ్రెసు గెలుపు బాధ్యత ఎమ్మెల్యే . దే న్యూ డెమోక్రసీ పార్టీని ఓడించాలని పోలీసులు వత్తాస్





గ్రామాలలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న గుండాల కాచినపల్లి ఎస్సై లపై ఎస్పీ,డీపీఓకి న్యూడెమోక్రసీ వినతి ఎన్నికలలో అధికార కాంగ్రెసు పార్టీ డబ్బు,మందు,బెదిరింపు లతో పాటు పోలీసులను ప్రయోగించి న్యూడెమోక్రసీ అభ్యర్థులను అడ్డుకుంటు న్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా గుండాల, కొమరారం ఎస్.ఐ లు ప్రవర్తిస్తున్నారని గుండాల

, కాచనపల్లి,మర్రిగూడెం,పోలారం,కొమరారం,చెట్టుపల్లి ఏరియాలో కాంగ్రెసు ఎంఎల్ ఎ.లు కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో వారు చెప్పినట్లు పనిచేస్తున్నారని సిపిఐ(ఎం.ఎల్)ఆరోపించింది. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి,ఎస్.పి రోహిత్ రాజు, ఎన్నికల అధికారి డిపిఓ సుధీర్ గార్లకు కలిసి ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామ య్య, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. సంజీవ్ లతో కూడిన ప్రతినిధి వర్గం వినతిపత్రాలు సమర్పించారు అనంతరం రైటర్ బస్తి కొత్తగూడెం ఐఎఫ్టి ఆఫీస్ నందు జరిగిన ముఖ్య సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు మాట్లాడుతూ గుండాల ఎస్.ఐ సైదా రవూఫ్ బాహాటంగా కాంగ్రెసు ప్రచారాలు చేస్తున్నారు అని.ఇతరులను. బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆదివాసి నాయకుడు ఈసం పాపారావు న్యూడెమోక్రసీ అభ్యర్థులకు మద్దతు ఇస్తుంటే ఆయనను పిలిచి 14న రాత్రి 10 గంటల వరకు నిర్బంధంలో ఉంచి న్యూడెమోక్రసీకి మద్దతు ఇవ్వవద్దని,గుర్తు పెట్టుకోవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఆ పార్టీ ప్రచారంలో ఉండాలని బెదిరించారు. కాంగ్రెసు పార్టీ అభ్యర్థి వాంకు డోతో అజయ్ మా పార్టీ ప్రచారంలో ఉన్న పొంబోయిన హరినాథ్ ను స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థి 13.12.25న కిడ్నాప్ చేసి కారులో తీసుకొని వెళ్ళారని దీనిపై పోలీసులకు కంప్లైట్ ఇచ్చినాపట్టించుకోలేద ని కిడ్నాప్ కేసు నమోదుచేయా లని డిమాండ్ చేశారు. ఇల్లందు మండలంలో కొమరారం ఎస్.ఐ నాగులు మీరా ఖాన్ మర్రిగూడెం, పోలారం,కొమరారం ఏరియా లో కాంగ్రెస్ వారికి డబ్బులు పంచేందుకు,మద్యం,మాంసం పంపిణీ చేసేందుకు తోడ్పడుతున్నారని ఆరోపించారు.గ్రామాల్లో న్యూడెమోక్రసీని ఓడించాలని అభివృద్ధి చేసే కాంగ్రెసును గెలిపించాలని, మార్పు కోరుకోవాలని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ నేతలకు ఆదేశాలకు లోబడి పోలీసులు తమ విధులకు సంబంధంలేని బాధ్యతలను నిర్వర్తించవద్దని ఎన్నికలను సజావుగా జరిపే విధంగా నిష్పక్షపాతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామయ్య సహాయ కార్యదర్శి యన్ సంజీవ్ న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు ఎల్ నరేష్ శరత్ వెంకన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలీసుల అప్రమత్తత



**పోరు తెలంగాణ నెక్కొండ డిసెంబర్ 16 బుధవారం:** 17వ తేదీన జరగనున్న మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. నెక్కొండ వాసవి ఫంక్షన్ హాల్‌లో డిసిపి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, మండలంలోని గ్రామపంచాయతీల్లో ఓటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందికి గ్రామాల కేటాయింపు జాబితాను నెక్కొండ ఎస్సై మహేందర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా డిసిపి ప్రభాకర్ రావు మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి అప్రమత్తతతో పనిచేసి శాంతియుత వాతావరణంలో ఓటింగ్ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిఐ సన్నాయిల శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించడానికి దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.

**భీమారం మండల దివ్యాంగుల అధ్యక్షుడు మెండె మల్లేష్.**



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:** భీమారం మండల కేంద్రంలో మూడవ విడత లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు వేయడానికి దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని భీమారం మండల దివ్యాంగుల అధ్యక్షుడు మెండె మల్లేష్ అధికారులను కోరారు. మండలంలో 11 గ్రామపంచాయతీలలో దివ్యాంగులకు, వృద్ధులకు ఓటు వేయడానికి వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ప్రతి పోలింగ్ బూత్ లో రాంప్ అందుబాటులో ఉంచాలని, దివ్యాంగులకు, వృద్ధులకు క్యూలైన్ తో ప్రమేయం లేకుండా నేరుగా ఓటు వేయడానికి అవకాశం ఇవ్వాలని అధికారులను కోరారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటేయండి



**పోరు తెలంగాణ నెక్కొండ, డిసెంబర్ 16:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో పౌరులు నిర్లిప్తతను వీడి ఓటు హక్కు వినియోగించు కోవాలని, ప్రలోభాలకు లొంగిపోకుండా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ )రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డిసిఐసి) జిల్లా కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, బెజ్జంకి ప్రభాకర్ కోరారు. నెక్కొండ మండలంలో శనివారం రెవెన్యూ, పోలీసు, ఉపాధ్యాయ వర్గాలతో కలిసి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు.నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రవి, నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విలువలకు కట్టుబడిన వ్యక్తులకు పట్టం కట్టాలని, సర్పంచ్, వార్డు మెంబర్లు ఎవరు నచ్చకపోయినా ఓటు వేయకుండా ఇంటివద్ద ఉండిపోరాదని , ఖచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి 'నోటా' కైనా తమ ఓటు వేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధులు బోయిని వెంకటస్వామి ,మైస వసంత, ఉపాధ్యా యులు భూలక్ష్మి దయాకర్ రమేష్ నూరజ్ ,శ్రీనివాసచారి, అంగన్వాడీ టీచర్లు సుజాత,సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడే మూడవ విడత ఎన్నికలు.

**258 పోలింగ్ స్టేషన్లు, 561 మంది సిబ్బంది.**

**ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత.**



**మహేశ్వరం, డిసెంబర్ 16, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** నేడు జరగబోయే మూడో విడత ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. మొత్తం 30 గ్రామ పంచాయతీలలో రెండు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 28 గ్రామపంచాయతీలలో ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పోలింగ్ ఉంటుందని అన్నారు. మండలంలో జరిగే ఎన్నికలలో 561 మంది సిబ్బంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారని ఎంపీడీవో శైలజా రెడ్డి తెలిపారు. మహేశ్వరం లోని మోడల్ స్కూల్ నుండి ఎన్నికల సామాగ్రిని అధికారులు వివిధ గ్రామాలకు పటిష్ట భద్రత మధ్యన తరలించారు. మహేశ్వరం మండలంలో ఎన్నికలు జరిగే గ్రామాలలో 250 మందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. మోడల్ స్కూల్ లో ఉన్న ఎన్నికల సామాగ్రిని డిసిపి నారాయణరెడ్డి, ఇతర అధికారులు పరిశీలించారు.

# టి ఎన్ టి యు సినాయకుల అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఐ ఎన్ టి యుసి




**బూర్గంపాడు డిసెంబర్ 16 తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** తెలుగుదేశం పార్టీ, టి ఎన్ టి యు సి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యులు ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలోమాట్లాడుతూ పిన పాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో సారపాక సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ నాయక్ బరిలో నిలిచారని మిత్రపక్షాలు అందరు గెలుపుకు కృషి చేశారని మిత్రపక్షాల నాయకులకు ధన్యవాదాలు తెలయచేశారని పేర్కొన్నారు. అదేవిధంగా టి ఎన్ టి యు సి నాయకులపై ధ్వజమెత్తారు.ఈ టి ఎన్ టి యు సి నాయకులు మా కాంగ్రెస్ అధిష్టానానికేమో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తున్నట్లు తెలియజేస్తూనే సదరు కొంతమంది తెలుగుదేశం పార్టీ,కార్మిక నాయకులు సారపాక లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ తమ పార్టీ అభ్యర్థిని చెప్పుకుంటూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, అయోమయానికి గురి చేస్తున్నారన్నారు ఇది సరైన పద్ధతి కాదని టిఎన్టిసి నాయకులను హెచ్చరించారు సారపాక గ్రామపంచాయతీ ప్రజలందరికీ తెలిసిన విషయమే కిషోర్ శివరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారంలో పాల్గొన్న మీరు మరి ఈరోజు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని చెప్పుకోవడానికి సిగ్గు లేదా అని చెప్పి ప్రశ్నిస్తున్నాం మీ కూటమి అభ్యర్థి ఉన్నప్పటికీ వారిని కాకుండా కాంగ్రెస్ మద్దతు ఇవ్వటానికి ముందుకొచ్చిన మీరు ఏ స్వార్థ ప్రయోజనాల కోసం ముందుకు వచ్చారో ప్రజలకు, కార్మికులకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుఅని చెబుతూనే మరి వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి మీకు సిగ్గు లేదా అని చెప్పి ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రంలో మీ పార్టీకి దిక్కు లేక, గెలిచిన అభ్యర్థులను తమ పార్టీ అభ్యర్థులుగా చెప్పుకుంటున్న మీకు సరైన సమయంలో ప్రజలు, కార్మికులు బుద్ధి చెబుతారు అని తెలియజేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికి లేదని కనీసం ఆఫీస్ కూడా లేదని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సరే పొత్తుల్లో భాగంగా ఎవరితోనైనా పొత్తు పెట్టుకుని ముందుకు నడుస్తుందని కేవలం ఎమ్మెల్యే ఆదేశాలతోనే ఇక్కడ కాంగ్రెస్ వర్గాలు పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నాయని పేర్కొన్నారు. రాబోయే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగానే పని చేస్తుందని పేర్కొన్నారు. టిడిపి అభ్యర్థిని పెడతామని ప్రకటించి ఎందుకు పెట్టలేదని రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థిగా టిడిపి పెడుతుందా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో వైసీపీతో అనైతిక పొత్తు పెట్టుకుని ఇక్కడ అనైతిక రాజకీయాలు చేశారని మీలాంటివారు సిగ్గులేకుండా ఇలాంటి దుష్ప్రచారం తగదని మా కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి కిషోర్ శివరాం నాయక్ కి మా మద్దతు ఇచ్చి గెలిపించుకున్నామన్నారు ఇకనైనా పద్ధతి మార్చుకొని ప్రజలకు కార్మికులకు తప్పుడు సమాచారం అందించకుండా. మీ దృష్టి జరగబోవు 14వ వేతన ఒప్పందంలో పెట్టి మంచి వేతన ఒప్పందం చేయాలని. ఇప్పుడు ఉన్నటువంటి ప్రమాణాల ప్రకారం వేతనం రూపాయలు 21000/- పెరగాలని లేనిపక్షంలో కార్మికుల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి. చల్ల వెంకట్ నారాయణ. గొల్లమరి చంద్రశేఖర్ రెడ్డి. ఐ శ్రీనివాసరావు. జక్కుల శీను. రాజశేఖర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ఎన్ షాప్పే ఈ కామర్స్ ఆన్‌లైన్ బిజినెస్‌ను ప్రారంభించిన మాదిరి ప్రిథ్వీరాజ్.






**పటాన్చెరు నియోజకవర్గ ప్రతినిధి యువ కిషోర్ డిసెంబర్ 16 పోరు తెలంగాణ పత్రిక:** జేపీ కాలనీ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని నివాసం ఉంటున్న శ్రీనివాస్ గారి "బేబీ డ్రీమ్ స్టోర్" ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎన్ షాప్పే ఈ%-%కామర్స్ ఆన్‌లైన్ షాపింగ్ సేవలను మాద్రి ప్రిథ్వీరాజ్ అధికారికంగా ప్రారంభించారు. డిజిటల్‌గా వేగంగా మారుతున్న ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణంగా, కస్టమర్లకు మరింత సులభంగా మరియు వేగంగా సేవలు అందించాలనే లక్ష్యంతో బేబీ డ్రీమ్ స్టోర్ అధినేత శ్రీనివాస్ తన వ్యాపారాన్ని ఆన్‌లైన్ వేదికల ద్వారా విస్తరించాలనే ఉద్దేశంతో ఈ ఎన్ షాప్పే ఈ%-%కామర్స్ ఆన్‌లైన్ బ్రోచర్‌ను మాదిరి పృథ్వీరాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాద్రి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, స్థానిక వ్యాపారులు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించుకుంటే వ్యాపార అభివృద్ధితో పాటు కొత్త అవకాశాలు కూడా ఏర్పడతాయి. ఇలాంటి ఈ%-%కామర్స్ ప్రయత్నాలు అభినందనీయం అని పేర్కొన్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా, అజియో వంటి ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా బేబీ డ్రీమ్ స్టోర్ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ సిబ్బంది, స్థానిక యువత, వ్యాపార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

- భూ సేకరణ కోసం వేచి చూస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వం వెంటపడుతున్నాం
- రాగానే పనులు మొదలు పెడతాం
- ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఖమ్మం, డిసెంబర్, 16:** ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, కమాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే జీఎం కు గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు. ఖమ్మం - పందిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబి నిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.

## ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి నిరసనగా తానే తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**పోరు తెలంగాణ ప్రతినిధి,న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో నానాటికి తీవ్రమవుతున్న వాయు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు తానే స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చారు. పర్యావరణహిత రవాణా వ్యవస్థల వినియోగమే కాలుష్య నివారణకు మార్గమని ఆయన ఈ చర్య ద్వారా బలమైన సందేశం ఇచ్చారు. వాహనాల వల్ల పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలే ఢిల్లీలో వాయు కాలుష్యానికి ప్రధాన కారణమని పేర్కొన్న ఎంపీ వంశీకృష్ణ గారు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు ముందుండి మార్పుకు దారితీయాలని, ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. తానే తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌తో పార్లమెంట్‌కు రావడం ద్వారా స్వదేశీ సాంకేతికత, ఆవిష్కరణలు, యువత నైపుణ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఎంపీ వంశీకృష్ణ చేసిన ఈ వినూత్న ప్రయత్నం రాజకీయ వర్గాలు, ప్రజల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

పోలీస్ శాఖ నుండి ప్రజలకు ముఖ్య సూచనలు



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భీమారం మండలంలోన పోలీస్ శాఖ మరియు సంబంధిత విభాగాల సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షికంగా జరగడానికి క్రింది సూచనలు జారీ చేశారు.

1. ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పనిసరిగా పాటించాలి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ం అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సంపూర్ణంగా పాటించాలి.

2. సైలెంట్ పీరియడ్ అమలు పోలింగ్‌కు 44 గంటల ముందుగా 15-12-2025 సాయంత్రం 5:00 గంటలనుండి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో క్రింది కార్యకలాపాలు పూర్తిగా నిషేధించబడతాయి: ఎన్నికల సభలు, సమావేశాలు ఇంటింటా ప్రచారం లౌడ్‌స్పీకర్ వినియోగం ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు

3. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా దళాలు నిఘా %ఉ% పర్యవేక్షణ బృందాలు రూట్ మొబైల్‌స్ట్రైకింగ్ ఫోర్స్తో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టబడ్డాయి. ఈ ఏర్పాట్లు గౌరవనీయులు సీపీ గారు రామగుండం వారి ఆదేశాల మేరకు, డీసీపీ గారు మంచిర్యాల్ వారి పర్యవేక్షణలో అమలు చేయబడ్డాయి.

4. సోషల్ మీడియా లో యెటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదు. ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన చేసినచో గ్రూప్ అడ్మిన్ లు పూర్తి బాధ్యత వహించవలసి వుంది

5. 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడరాదు పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషేధం. అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండరాదు.

6. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు.

7. ప్రజలు పోలీసులకు సహకరించాలి

8. ఫలితాల అనంతరం ర్యాలీలకు అనుమతి లేదు ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత విజయోత్సవ ర్యాలీలు బైక్ ర్యాలీలు భారీ వేడుకలు పూర్తిగా నిషేధించబడ్డాయి. ఎన్నికలు ప్రశాంత, నిష్పక్షపాత వాతావరణంలో జరగడానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలి. ఎవైనా అనుమానాస్పద వ్యక్తులు, చర్యలు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు




**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. భీమారం మండల కేంద్రంలో మూడో దశ సర్పంచ్ ఎన్నికల బందోబస్తు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుమి గూడకుండా చూసుకోవాలి అని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సీఐ నవీన్ కుమార్,భీమారం ఎస్ఐ శ్వేత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీపీఎస్ ఏడోదశలో పనిచేస్తున్న కార్మికులు టి ఆర్ వీ కె ఎస్ లో చేరికలు...




**కొత్తగూడెం ఆర్సి,డిసెంబర్ 16(పోరుతెలంగాణ టి ఆర్ వీ కె ఎస్ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ కేటీపీఎస్ 7వ దశ నందు పనిచేస్తున్న కార్మికులు బి బాలు జె పి ఎ, పి లక్ష్మినారాయణ ఆర్టిషియన్, ఎస్ శివ,పి బాబు, కె డేవిడ్, బి భరత్ బాబు, ఎన్ నరసింహ రావు, డి శివ, టి నవీన్, జి శ్రీకాంత్ లు సోమవారం నాడు టి ఆర్ వీ కె ఎస్ యూనియన్ లో చేరినారు. అనంతరం వారికి టి ఆర్ వీ కె ఎస్ కేటీపీఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్షులు దెంచనాల రాంబాబు యూనియన్ మెంబర్షిప్ ఇచ్చి యూనియన్ లోకి సాధరంగా ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు, జెన్కో అసిస్టెంట్స్ సెక్రటరీస్ ఎండి అమీన్, కె.బిక్షపతి,రీజనల్ నాయకులు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు తండ్రి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య.



**కొత్తగూడెం ఆర్సి,డిసెంబర్ 16(పోరుతెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు తండ్రి నూకల యజ్ఞ నారాయణ ఇటీవల మృతి చెందిన వార్త తెలుసుకొని, మంగళవారం నాడు పాల్వంచ పట్టణం పరిధి కాంటాక్ట్స్ కాలనీ లోగల నూకల రంగారావు స్వగృహానికి వెళ్లి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సోమయ్య, రాంబాబు, బోశెట్టి సాంబయ్య, బాలూ నాయక్, వాసుమల్ల సుందర్ రావు, షేక్ మహమ్మద్ రఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్.



**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 16, 2025:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## ఓదెల మండలంలో నేడే మూడవ విడత ఎన్నికలు




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓదెల మండలంలో నేడు జరగబోయే ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. మొత్తం 22 గ్రామ పంచాయతీలకు గాను ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన 21 గ్రామపంచాయతీలకు 17 బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది. మండలంలో జరిగే ఎన్నికలలో సర్పంచ్ స్థానాలకు 86 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు .198 వార్డులలో 39 వార్డులు ఎకగ్రీవమైనయి 159 వార్డులకు పోలింగ్ జరగనుంది 418 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓదెల మండలంలో మొత్తం ఓటర్లు 35, 807 మంది ఉన్నారు. ఓదెల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి గాను పదిమంది అభ్యర్థులు పోటాపోటీ గాను బరిలో నిలిచారు సర్పంచ్ ఎవరు అన్నది నేడే తేలనుంది

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!











న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.

2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలుపుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలుపుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి





## నాబార్డు ద్వారా ఆర్ ఐ డి ఎఫ్ నిధులు వినియోగించుకోవాలి
## స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించాలి
## మహిళలకు స్వయం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, ఆదిత్య న్యూస్ అక్టోబర్ 30:** జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా గురువారం వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్, సెరి కల్చర్, మార్కెటింగ్, పశు సంవర్ధక, డిఆర్డీఏ, మెప్మా, నాబార్డు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లిన సమయంలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందని, అందువల్ల అన్ని శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి సంపూర్ణ అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ లకు సంబంధించి రైతులకు నష్టం రాకుండా పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు... రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా 2, 3 రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం పంట మీదే ఆధారపడడం కాకుండా గొర్రెలు, మేకలు, పాడి పశువులను కూడా పెంచుకునేలా రైతులను ప్రోత్సహించేలా పశు సంవర్ధక శాఖ, ఎల్డిఎం, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విత్తనాలు, నూతన సాంకేతికత, ఎరువులు, పురుగుమందుల వినియోగం తదితర అంశాల గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు వివరించాలన్నారు. బత్తాయి, నిమ్మ, దానిమ్మ తదితర ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ను పెంచాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ను కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సంఖ్యను మరింత పెంచి, ద్వారా రైతులకు ఆదాయం పొందేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పాలు, గుడ్ల ఉత్పత్తి కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.నాబార్డు ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నిధులను వినియోగించుకునేలా ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా చెక్ డ్యాములు, మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు, కోల్డ్ స్టోరేజీలు తదితర నిర్మాణాలకు ఈ నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించి, ఎస్సీ ఎస్టీ, మహిళలకు రుణాల మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు... చేనేతలకు ఇచ్చే ముద్ర రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సి సి ఆర్ సి కార్డు లు ఉన్న వారికి రుణాలు ఇప్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...డీఆర్డీఏ, మెప్మా ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు మంజూరు చేయించి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్ డి ఎం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు..

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా



వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్ధాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్ధాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్ధాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్ధాలు ఇన్ఫెక్షన్కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరెన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలీ. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.